సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

కడ్తాల్, నవంబర్ 12: గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్స్‌లో మండల గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గీత కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను మాఫీ చేయడంతోపాటు, కార్మికులకు లైసెన్స్‌లను అందజేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్మికులకు కాటమయ్య కిట్లను అందజేయడంతోపాటు ఈత, తాటి, ఖర్జూరా మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. అనంతరం మండల కేంద్రంలో గీత కార్మిక భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, మైసిగండి మైసమ్మతల్లి ఆలయానికి నూతన కమిటీ ఏర్పాటు చేయాలని కడ్తాల్ పట్టణానికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింహగౌడ్, మాజీ ఎంపీటీసీలు రాములుగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గీత కార్మిక సంఘం మండల, గ్రామ అధ్యక్షులు మల్లేశ్‌గౌడ్, రాములుగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బీచ్చానాయక్, నాయకులు భాస్కర్‌రెడ్డి, భీక్యానాయక్, హన్మానాయక్, సత్యంయాదవ్, జహంగీర్‌అలీ, రాజేందర్‌గౌడ్, యాదయ్యగౌడ్, రమేశ్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, మోత్యానాయక్, శ్రీనివాస్, జంగయ్యగౌడ్, సుమన్, మహేశ్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న సీఐ కృష్ణంరాజు

యాచారం, నవంబర్12: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్ సీఐ లిక్కి కృష్ణంరాజు అన్నారు. మండలంలోని కుర్మిద్ద గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపట్ల విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదువుకోవాలన్నారు. క్రీడల్లోనూ రాణించాలని ఆయన సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన అవసరమని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై తేజంరెడ్డి, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

రోడ్ల నిర్మాణంతోనే గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు, నవంబర్ 12: రోడ్ల నిర్మాణం వల్లే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండలంలోని చింతగట్టు తండా నుంచి పోల్కొని గుట్ట తండా వరకు రూ. 92 లక్షలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. అన్ని గ్రామాలను కలుపుతూ నూతన రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, శేఖర్‌రెడ్డి, ప్రభాకర్, జంగయ్య, కృష్ణ, సురేశ్‌గౌడ్, రామచందర్‌నాయక్, గోపాల్‌నాయక్, రెడ్యానాయక్, హర్యానాయక్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కృషి

నందిగామ : ప్రజల సౌకర్యార్థం గ్రామాల్లో రేషన్ షాపులు ఏర్పాటు చేస్తున్నామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం బండోనిగూడ, బుగ్గోనిగూడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ రేషన్ షాపులను మంగళవారం ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, నాయకులు బుచ్చయ్య, సలయ్య, నర్సింహ, శ్రావణ్, ఆంజనేయులు, శ్రీశైలం, నర్సింహ, బాల్‌రెడ్డి, కృష్ణ, కుమారస్వామి, శంకరయ్య పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 12: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కడప అమీన్‌ఫీర్ సాహేబ్ దర్గా ఉర్సులో పాల్గొనాలని దర్గా శిశు బృందం సభ్యులు మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్‌కు మంగళవారం ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ నెల 16నుంచి 20వరకు ఉర్సు ఉత్సవాలు కొనసాగుతాయన్నారు. ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం అందజేయడం సంతోషంగా ఉందని, తప్పకుండా పాల్గొంటానని చెప్పినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో శిశు బృందం సభ్యులు నవాజ్, సాధిక్, బురాన్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దర్గా శిశు బృందం

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 12: షాద్‌నగర్ పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సీఎంఆర్ సంస్థ అధినేత వెంకటరమణ అందజేసిన రూ.లక్షా50వేల చెక్కును మంగళవారం షాద్‌నగర్ సీఎంఆర్ సంస్థ మేనేజర్ సుధాకర్, సిబ్బంది కృష్ణకుమార్ పట్టణ సీఐ విజయ్‌కుమార్‌కు అందజేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా తమవంతుగా సీసీ కెమెరాల ఏర్పాటు చేసేందుకుగాను చెక్కు అందజేసినట్లు మేనేజర్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చన్నారు. పట్టణంలోని వ్యాపార సముదాయాలు, వార్డులు, నివాసాల వద్ద తప్పకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

పట్టణ సీఐ విజయ్‌కుమార్‌కు చెక్కును అందజేస్తున్న షాద్‌నగర్ సీఎంఆర్ సంస్థ మేనేజర్ సుధాకర్, సిబ్బంది కృష్ణకుమార్

దేవాలయంపై రాజకీయం చేయడం సిగ్గుచేటు

ఆరుట్లలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్

మంచాల, నవంబర్ 12: బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయంపై రాజకీయం చేయడం సిగ్గుచేటని అఖిలపక్ష నాయకులు మండిపడ్డారు. మండలం ఆరుట్ల గ్రామ సమీపంలో ఉన్న బుగ్గరామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలపై కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్, సీపీఎం, బీజేపీ, డీఎస్‌పీ నాయకులు మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బుగ్గజాతరకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గ్రామ సమక్షంలో విడుదల చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలనే ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చెందిన నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో విడుదల చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలని జాతర ఉత్సవాల్లో రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఉత్సవాలు సజావుగా కొనసాగాలంటే ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కోరారు.

సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేశ్, రాము, కృష్ణ, సీపీఎం నాయకులు బుచ్చయ్య, బుగ్గరాములు, రవి, బీజేపీ నాయకులు జనార్ధన్‌రెడ్డి, రాజు, వెంకట్‌రెడ్డి, డీఎస్‌పీ నాయకులు శ్రవణ్, శేఖర్, వంశీ పాల్గొన్నారు.

21 నుంచి ఇండియన్ ప్లంబింగ్ కాన్ఫరెన్స్

అమీర్‌పేట్, నవంబర్ 12: నగరంలోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు దేశంలో అతి పెద్ద ప్లంబింగ్ కాన్ఫరెన్స్ జరుగనున్నది. 'వాటర్-ది న్యూ కరెన్సీ' అనే థీమ్‌తో జరుగనున్న 30 వ ఇండియన్ ప్లంబింగ్ కాన్ఫరెన్స్‌కు సంబంధించిన విశేషాలను మంగళవారం బేగంపేట్‌లోని హోటల్ ప్లాజాలో జరిగిన సమావేశం లో ఇండియన్ ప్లంబింగ్ అసోసియేషన్ స భ్యులు సంజయ్ భిలారే, మనోజ్ మాథూర్, భాస్కర్, తనుకుమార్, శ్రవణ్ కుమార్ వెల్లడించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఐటీ, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు, ప్రధాన వక్తగా భారత్‌లోని డెన్మార్క్ ఎంబసీ ప్రతినిధి, ట్రేడ్ కౌన్సిల్ దక్షిణాసియా ప్రాంతీయ సమన్వయకర్త సెరెన్ నెర్రిలండ్ కన్నిక్ మార్క్యుడ్‌సెన్, గౌరత అతిథిగా తెలంగాణ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ హాజరవుతారని తెలిపారు. దేశ, విదేశాల నుంచి 1500 మంది ప్లంబింగ్ శిరాగ్ర నిపుణులు హాజరుకానున్నారని, 80 మంది ఎగ్జిబిటర్లు తమ ఉత్పత్తులు, సేవలను ప్రదర్శిస్తారని, 5వేల మంది సందర్శకులు ఈ సదస్సుకు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. సదస్సులో 'వాటర్-ది న్యూ కరెన్సీ'తో సహా పలు ఆసక్తికరమైన సాంకేతిక సెషన్స్, ప్యానెల్ డిస్కషన్స్‌తోపాటు బిల్డ్ ఎన్విరాన్మెంట్ నెట్ జీరో, జలం-వారసత్వాన్ని పునరుజ్జీవింపజేయడం, ఎత్తైన భవనాలను అధిక సవాళ్లు, హాస్పిటాలిటీ సెక్టార్‌లో నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత, నీటి దృశ్యం వంటి విషయాలపై జాతీయ, అంతర్జాతీయ స్థాయి నిపుణులచే చర్చలు, ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. ఇటీవల బెంగళూరు, చెన్నై నగరాలలో నీటి కొరత కారణంగా ఏర్పడిన 'డే జీరో' తరహా పరిస్థితులు హైదరాబాద్‌లో ఉండే అవకాశం లేదన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

తుర్కయాంజాల్, నవంబర్ 12 : సాధారణ మరమ్మతుల కారణంగా తుర్కయాంజాల్ సబ్‌స్టేషన్ మాసాబ్ చెరువు ఫీడర్ పరిధిలోని సాగర్ రెసిడెన్సీ, సాగర్ ఎన్‌క్లేవ్, రాఘవేంద్ర కాలనీ, సాయిరామ్ నగర్ కాలనీ, జనచైతన్య కాలనీ, సూర్యసాయి నగర్ కాలనీ, గంగిరెడ్డి నగర్, శ్రీశ్రీ ఎన్‌క్లేవ్‌లో బుధవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు తుర్కయాంజాల్ విద్యుత్ శాఖ ఏఈ రవీందర్‌రెడ్డి తెలిపారు. ప్రజలు ఇందుకు సహకరించాలని ఆయన కోరారు.

యాచారంలో..

యాచారం : చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా మండలంలోని చౌదర్‌పల్లి, నల్లవెల్లి గ్రామాలు, వ్యవసాయ ప్రాంతాల్లో బుధవారం ఉధయం 11 నుంచి 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ శాఖ సిబ్బంది, విద్యుత్ ఇంజినీర్లకు సహకరించాలని కోరారు.

నేడు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చేవెళ్లటౌన్, నవంబర్ 12: నేడు బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన ఉదయం 9గంటలకు చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ముచ్చర్లలో యువతి అదృశ్యం

యాచారం, నవంబర్12: కులం, ఆదాయం సర్టిఫికెట్లు తెచ్చుకుంటానని చెప్పి ఇంట్లోంచి వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్ఐ తేజంరెడ్డి తెలిపిన కథనం ప్రకారం..కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన దార ఇస్తారి కూతురు దార శ్రావణి (22) ఈనెల 4న కందుకూరు తాసీల్దార్ కార్యాలయానికి వెళ్లి కులం, ఆదాయం సర్టిఫికెట్లు తెచ్చుకుంటానని ఇంట్లో చెప్పి వెళ్లింది. సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఆరోజు నుంచి తన కుటుంబ సభ్యులు, బందుమిత్రుల వద్ద వెతికారు. అయినా ఆచూకి లభించకపోవడంతో మంగళవారం పోలీసులను ఆశ్రయించి పిర్యాదు చేశారు. బాధితుల పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మంథన్‌గౌరెల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

యాచారం, నవంబర్12: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ చైర్మన్ సత్తయ్య అన్నారు. మండలంలోని మంథన్‌గౌరెల్లి, యాచారం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని విధాలుగా చర్యలు చేపట్టాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, డీపీఎం నరసింహరావు, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, వ్యవసాయాధికారి రవినాథ్, డీసీఎంఎస్ మేనేజర్ రామకృష్ణరాజు, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తుర్కయాంజాల్, నవంబర్ 12 : రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. మంగళవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూర్‌లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, రైతుబంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్లు సంజీవరెడ్డి, సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కొనసాగుతున్న సర్వే

ఆమనగల్లు, నవంబర్ 12: ఆమనగల్లు మున్సిపాలిటీలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణనపై నిర్వహిస్తున్న కుటుంబ సర్వే మంగళవారం నుచ్చుగుట్ట తండా, జంగారెడ్డిపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వసంత సర్వే జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎన్యుమరేటర్లకు సలహాలు , సూచనలు అందజేశారు.

చేవెళ్లలో..

చేవెళ్లటౌన్ : వారం రోజులుగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు నిర్వహిస్తున్నారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నామని అధికారులు తెలిపారు. అధికారులకు ప్రజలు అన్ని విషయాలు వివరించాలని పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, అంగన్‌వాడీ టీచర్ ప్రవీణ కోరారు. కార్యక్రమంలో అధికారులు ఉన్నారు.

కడ్తాల్ : గ్రామాల్లో అధికారులు చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని ఎంపీడీవో సుజాత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో చేపట్టిన కుటుంబ సర్వేను ఎంపీడీవో పరిశీలించి మాట్లాడారు. సర్వేను అధికారులు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సూపర్‌వైజర్లు, ఎన్యుమలేటర్లు పాల్గొన్నారు.

ముద్విన్ గ్రామంలో చేపట్టిన కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో సుజాత

కళా రంగాల్లో నిపుణులకు పురస్కారాలు.. ముదావహం

తెలుగు యూనివర్సిటీ, నవంబర్ 12: తెలుగు భాషా సాహిత్యం లలిత కళల్లో విశేష కృషి చేసిన ప్రముఖులకు పురస్కారాల ప్రదానం ముదావహమని విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2022వ సంవత్సరానికిగాను తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలలో ఉత్తమ గ్రంథాలను అందించిన పది మంది తెలుగు రచయితలకు సాహితీ పుస్కారాలను నాంపల్లిలోని యూనివర్సిటీ ఆడిటోరియంలో మంగళవారం ప్రదానం చేశారు. తెలుగు యూనివర్సిటీ వీసీ ఆచార్య నిత్యానందరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ, తెలుగు వర్సిటీ అభివృద్ధికి మూలధనం ఏర్పాటు చేయాలనే సంకల్పాన్ని ప్రకటించిన ఆయన, తనవంతుగా రూ. 50 వేల చెక్కును ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య వై.రెడ్డి శ్యామలకు అందజేసి దాతలకు మార్గదర్శకంగా నిలిచారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి మాట్లాడుతూ, లలిత కళలల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న నిష్ణాతులను జాతికి అందిస్తున్న తెలుగువర్సిటీ దేశ విదేశాలలో అంతర్జాతీయ తెలుగు కేంద్రం ద్వారా తెలుగు భాష సంస్కృతిని మరింతగా ప్రచారం చేయడానికి కృషి చేయాలని సూచించారు. పూర్వ వీసీ ఆచార్య టి.కిషన్ రావు పా ల్గొని రచయితల కృషిని ప్రశంసించారు.

పెండ్యాల కిషన్ శర్మ, మెర్సీ మార్గరేట్, ఎన్నవెళ్ళి రాజమౌళి, కొట్టం రామకృష్ణారెడ్డి, తాళ్ళపల్లి యాకమ్మ, ఆచార్య వెల్దండ నిత్యానందరావు, పీఏ దేవి, గురుమూర్తి, సయ్యద్ నజీర్, చాగంటి తులసిలు పురస్కారాలు అందుకున్నారు. ఒక్కొక్కరికి రూ.20,116ల నగదుతో పాటు పురస్కార పత్రంతో సత్కరించారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మండల పరిధిలోని మాచన్‌పల్లి తండాలో వెల్‌స్పన్ ఫౌండేషన్, ఏబీవీ దవాఖాన ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 70మందికి వైద్యపరీక్షలు చేశారు. కార్యక్రమంలో వెల్‌స్పన్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ సురేఖ, వెల్‌స్పన్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, శిరీష, రమేశ్, ఏబీవీ దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

-షాబాద్, నవంబర్ 12

దాతల సహకారం మరువలేనిది..

విద్యార్థులకు ఐడీకార్డులు అందజేత కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 12 : ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం మరువలేనిదని బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజారు భిక్షపతి అన్నారు. మండల పరిధిలోని ఎలిమినేడు మండల పరిషత్ పాఠశాలకు ఎలిమినేడు గ్రామానికి చెందిన పోగాకు దినేష్ సహకారంతో పాఠశాల విద్యార్థులకు ఐడీ కార్డులు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణ, ఉపాధ్యాయులు మమేష్, శ్రీనివాస్, రాజు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

భరత్‌కుమార్‌ను పరామర్శిస్తున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 12 : మున్సిపల్ మాజీ చైర్మన్ కంబాలపల్లి భరత్‌కుమార్ తండ్రి యాదయ్య ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ రెడ్డి మంగళవారం వారి ఇంటికివెళ్లి భరత్‌కుమార్‌ను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు వీరేష్, అఖిలేష్ తదితరులున్నారు.

బీసీ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్‌ను కలిసిన నాయకులు

సంస్థ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్‌ను కలిసిన నాయకులు

కడ్తాల్, నవంబర్ 12: తెలంగాణ రాష్ట్ర బీసీ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్‌ను మండలానికి చెందిన పలువురు నాయకులు మంగళవారం హైదరాబాద్ నగరంలోని మాసబ్‌ట్యాంక్ బీసీ సహకార ఆర్థిక సంస్థ ప్రధాన కార్యాలయంలో శ్రీకాంత్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. మండలంలోని బీసీలకు రుణాలను అందించాలని చైర్మన్‌ను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. చైర్మన్‌ను కలిసిన వారిలో అశోక్, శంకర్ ఉన్నారు.

షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అపర్ణకు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయొద్దు

షాబాద్, నవంబర్ 12 : సమగ్ర కుటుంబ సర్వేలో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు చేపట్టాలని పీఆర్‌టీయూటీఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, షాబాద్ మండల అధ్యక్ష, కార్యదర్శులు దేవిడ్‌రెడ్డి, కృష్ణ అన్నారు. సర్వేలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అపర్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సర్వేలో సూపర్‌వైజర్లు ఉపాధ్యాయులపై ఒత్తిడి చేస్తున్నారని, అనేక రకాల ఇబ్బందులు పెడుతున్నారని చెప్పారు. ఈ విధంగా ఇబ్బందులు పెట్టకుండా మంచి వాతావరణంలో సర్వే పూర్తి చేసే విధంగా ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర బాధ్యులు ఎల్.నర్సింహులు, జిల్లా బాధ్యులు రామచందర్, వెంకటరమణ, మండల బాధ్యులు ఖాజా పాషా పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతి

మొయినాబాద్ : ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణన, సమగ్ర కుటుంబ సర్వేలో విధులు నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్ల సమస్యలను పరిష్కరించాలని పీఆర్‌టీయూటీఎస్ సంఘం సభ్యులు అధికారులను కోరారు. మంగళవారం పీఆర్‌టీయూ టీఎస్ మొయినాబాద్ మండల శాఖ అధ్యక్షుడు బందయ్య, ప్రధానకార్యదర్శి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో సంధ్యకు వినతి పత్రం అందించారు. ప్రభుత్వం ముందుగా ప్రజలకు కుల గణనపై అవగాహన కల్పించాలని, ప్రజలకు అవగాహన లేకపోవడం వలనే ఎన్యుమరేటర్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 150 కుటుంబాలు కేటాయించినప్పటికీ 200 వరకు కుటుంబాలు వస్తున్నాయని, ఒక్కో ఇంటికి రెండు నుంచి మూడు సార్లు తిరిగినా అందుబాటులో ఉండటం లేదని చెప్పారు. ఉపాధ్యాయుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆంజనేయులు, ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, రాములు, లక్ష్మణ్, శివకుమార్, మండల అసోసియేట్ అధ్యక్షుడు రాములు ఉన్నారు.

మొయినాబాద్‌లో ఎంపీడీవో సంధ్యకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా డా. ద్వారకానాథ్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

సుల్తాన్ బజార్, నవంబర్ 12: తెలంగాణలో వైద్యుల సంక్షేమం, వృత్తిపరమైన భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చేలా ఐఎంఏ రాష్ట్ర కమిటీ చిత్త శుద్ధితో పని చేస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నూతన రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ దువ్వూరు ద్వారకానాథ్ రెడ్డి అన్నారు. కోఠిలోని ఐఎంఏ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యాలయంలో ఆయన ఐఎంఏ రాష్ట్ర శాఖ అధ్యక్షులుగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు రాష్ట్ర శాఖ కార్యదర్శిగా డాక్టర్ వి.అశోక్